# భక్తికొలది వాడే పరమాత్ముడు

అన్నమాచార్య

భక్తికొలది వాడే పరమాత్ముడు ।
భుక్తి ముక్తి తానె ఇచ్చు భువి పరమాత్ముడు ॥

పట్టిన వారిచే బిడ్డ పరమాత్ముడు ।
పట్టబయటి ధనము పరమాత్ముడు ।
పట్ట పగటి వెలుగు పరమాత్ముడు ।
యెట్ట నెదుటనే వున్నాడిదె పరమాత్ముడు ॥

పచ్చి పాలలోన వెన్న పరమాత్ముడు ।
బచ్చెన వాసిన రూపు పరమాత్ముడు ।
బచ్చు చేతిఒరగల్లు పరమాత్ముడు ।
ఇచ్చకొలది వాడువో యీ పరమాత్ముడు ॥

పలుకులలోని తేట పరమాత్ముడు ।
ఫలియించు నిందరికి పరమాత్ముడు ।
బలిమి శ్రీ వేంకటాద్రి పరమాత్ముడు ।
యెలమి జీవుల ప్రాణమీ పరమాత్ముడు